




# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
నవంబరు 14, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




పుణేలో కంటైనర్లు ఢీకొని

## భారీగా మంటలు

మధ్యలో చిక్కుకుపోయిన కారు..

## 8 మంది మృతి!

క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రులకు తరలింపు

కంటైనర్ అతివేగం, బ్రేక్ ఫెయిల్.. ప్రమాదానికి కారణం




## టెట్ షెడ్యూల్ విడుదల

సర్వీస్ టీచర్లకు మరోసారి అవకాశం

టీజీ టెట్ షెడ్యూల్ అధికారికంగా విడుదల

నవంబర్ 15 నుండి 29 వరకు దరఖాస్తుల స్వీకరణ

జనవరి 3 నుండి 31 వరకు ఆన్‌లైన్ పరీక్షలు

# బట్టబయలైన ఉగ్రదాడి

**ఐఎస్‌కేపీ మాడ్యూల్ విచారణలో కొత్త వివరాలు వెలుగులోకి**

రిసిన్ తయారీపై పీడీఎఫ్ ద్వారా వచ్చిన సూచనలు

ఉత్సవాలు, ఊరేగింపుల్లో ప్రసాదాల ద్వారా విషప్రయోగ యత్నం

పల్ప్ ఎక్స్‌ట్రాక్టర్‌తో ఇంట్లోనే రిసిన్ తయారీ ప్రయత్నం

అహ్మదాబాద్ రాకపోకల్లో అనుమానాస్పద లావాదేవీలు

మాడ్యూల్‌లో మరికొందరు ఉన్నారని అధికారులు అనుమానాలు

మొయినుద్దీన్ ఖమ్మం-హైదరాబాద్ సంబంధాలపై దర్యాప్తు



న్యూఢిల్లీ : ఢిల్లీ కార్ బ్లాస్ట్ తర్వాత ఇస్లామిక్ స్టేట్ ఖురాసన్ ప్రావెన్సీ (ఐఎస్‌కేపీ) ఉగ్రవాదులపై జరుగుతున్న విచారణలో కొత్త విషయాలు బయటకు వస్తున్నాయి. హైదరాబాద్ నివాసి డాక్టర్ అహ్మద్ మొయినుద్దీన్ సయ్యద్‌తో పాటు యూపీకి చెందిన ఆజాద్ సులేమాన్ షేక్, మహ్మద్ సుహైల్ సలీం ఖాన్‌లను అధికారులు వివిధ కోణాల్లో ప్రశ్నిస్తున్నారు. వీరు తయారు చేసిన అత్యంత ప్రమాదకరమైన విషపదార్థం

- మిగతా 2వ పేజీలో



# అమెరికా షట్‌డౌన్‌కు తెర

**ఫండింగ్ బిల్లుపై ట్రంప్ సంతకం**

అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ 43 రోజుల తర్వాత ముగింపు

ప్రతినిధుల సభలో బిల్లుకు ఆమోదం

ఆమోదం వెంటనే అధ్యక్షుడు సంతకం

సెనేట్ ఇప్పటికే బిల్లుకు గ్రీన్ సిగ్నల్

షట్‌డౌన్‌తో లక్షలాది మంది ఇబ్బందులు

విమానయాన రంగం సహా పలు విభాగాలు తీవ్రంగా ప్రభావితం

వాషింగ్టన్, నవంబర్ 13: అమెరికా సామాన్య ప్రజలను, ప్రభుత్వ ఉద్యోగులను 43 రోజుల పాటు తీవ్రంగా ఇబ్బందులకు గురిచేసిన ప్రభుత్వ షట్‌డౌన్ ఎట్టకేలకు ముగిసింది. దీర్ఘకాలం కొనసాగిన ఈ సంక్షోభానికి తెరపడేందుకు ప్రభుత్వ ఫండింగ్ బిల్లుకు ప్రతినిధుల సభ ఆమోదం తెలిపింది. అనంతరం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం రాత్రి ఈ బిల్లుపై సంతకం చేయడంతో ప్రభుత్వ కార్యకలాపాలు తిరిగి సాధారణ స్థితికి చేరే మార్గం సుగమమైంది. ఈ బిల్లుకు ప్రతినిధుల సభలో 222-209 ఓట్ల తేడాతో ఆమోదం

- మిగతా 2వ పేజీలో

# పెట్టుబడుకు ఆహ్వానం

**::: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

అంతర్జాతీయ మౌలిక సదుపాయాలతో కూడిన పెట్టుబడి కేంద్రం హైదరాబాద్

దేశంలోనే అధిక యువ జనాభా, వేగవంతమైన వృద్ధి రేటుతో తెలంగాణ

గత 23 నెలల్లో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు

హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రాధాన్యం

30 వేల ఎకరాల్లో 'భారత్ ఫ్యూచర్ సిటీ' దేశంలోనే నూతన నగరం

మూసీ పునరుజ్జీవనంతో లండన్, టోక్యో మాదిరి నైట్ ఎకానమీ



న్యూఢిల్లీ: ప్రపంచ పెట్టుబడిదారులకు హైదరాబాద్ ఉత్తమ గమ్యస్థానమని, అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు, పరిశ్రమలకు అనుకూల వాతావరణం, ఎటువంటి భద్రతా ఆందోళన లేని భౌగోళిక కేంద్రస్థానంతో ఈ నగరం ఆకర్షణీయంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. దేశంలోనే అత్యధిక యువ జనాభా, వేగవంతమైన ఆర్థిక వృద్ధి రేటుతో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందని ఆయన వివరించారు. ఢిల్లీలోని 'తెలంగాణ రైజింగ్-2047' విజన్‌ను ఆవిష్కరించిన

- మిగతా 2వ పేజీలో



# నేడే కౌంటింగ్

తేలనున్న విజేత.. జూబ్లీహిల్స్‌లో ఉత్కంఠ

యూసుఫ్‌గూడ స్టేడియంలో ఉదయం

8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం

మొత్తం 42 టేబుళ్లు, 10 రౌండ్లలో పూర్తయ్యే ఓట్ల లెక్కింపు

186 మంది సిబ్బంది కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొనడం

అభ్యర్థులు, ఏజెంట్లకు తప్ప ఇతరుల ప్రవేశానికి నిషేధం



## ఈ కాలుష్యానికి మాస్కులు కూడా సరిపోవు

ఢిల్లీ వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు ఆగ్రహం

అత్యంత ప్రమాదకర స్థాయికి వాయు కాలుష్యం

కాలుష్యం శాశ్వత నష్టంచేసే స్థాయిలో ఉందని హెచ్చరిక

## కొండా సురేఖపై కేసు ఉపసంహరించుకున్న నాగార్జున



మంత్రిపై పరువు నష్టం కేసును ఉపసంహరించుకున్నట్లు వెల్లడి

గతంలో నాగార్జున కుటుంబంపై కొండా సురేఖ వ్యాఖ్యలు

నిన్న క్షమాపణలు చెబుతూ 'ఎక్స్' వేదికగా ట్వీట్



# నేడే కౌంటింగ్



## తేలనున్న విజేత.. జూబ్లీహిల్స్‌లో ఉత్కంఠ

## యూసుఫ్‌గూడ స్టేడియంలో ఉదయం

## 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం

## మొత్తం 42 టేబుళ్లు, 10 రౌండ్లలో పూర్తయ్యే ఓట్ల లెక్కింపు

హైదరాబాద్, నవంబర్ 13: రాష్ట్ర రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారిన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితాలు శుక్రవారం వెలుగులోకి రానున్నాయి. మూడు వారాలుగా సాగుతున్న ఊహాగానాలకు, వివిధ పార్టీల ప్రచార యత్నాలకు నేటితో ముగింపు పలుకుతూ ఉదయం 8 గంటలకు యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. ఫలితంపై మాత్రమే కాకుండా లెక్కింపు విధానంపై కూడా ప్రజల్లో ఆసక్తి నెలకొంది. ఎన్నికల అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ముందుగా బ్యాలెట్ పేపర్ ఓట్లను లెక్కించి అనంతరం ఈవీఎంలలో నమోదైన ఓట్ల కౌంటింగ్‌ను చేపట్టనున్నారు. సాధారణంగా ఒక నియోజకవర్గానికి 14 టేబుల్స్‌తో లెక్కింపు నిర్వహిస్తారు. కానీ ఈసారి ఎన్నికల కమిషన్ నుంచి ప్రత్యేక అనుమతి పొంది మొత్తం 42 టేబుల్స్‌ను ఏర్పాటు చేయడం విశేషం. టేబుల్స్ సంఖ్య మూడింతలు పెరగడంతో కౌంటింగ్ ప్రక్రియను 10 రౌండ్లలోనే పూర్తిచేయగలుగుతామని అధికారులు విశ్వసిస్తున్నారు. దీనితో ఫలితాలు కూడా త్వరితగతిన వెల్లడయ్యే అవకాశముంది. లెక్కింపు ప్రక్రియను పర్యవేక్షించేందుకు మొత్తం 186 మంది సిబ్బందిని నియమించారు. ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ అసిస్టెంట్, సూపర్‌వైజర్, మైక్రో అబ్జర్వర్ హాజరై పర్యవేక్షణ నిర్వహించనున్నారు. ఏ చిన్న లోపం కూడా చోటుచేసుకోకుండా అన్ని ఏర్పాట్లు ఖచ్చితంగా అమలు చేస్తామని జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ వెల్లడించారు. కౌంటింగ్ సెంటర్‌లో అభ్యర్థులు, వారి ఏజెంట్లకు మాత్రమే ప్రవేశం కల్పించబడింది. ఇతరులకు పూర్తిగా అనుమతి లేదు. లెక్కింపు కేంద్రం పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంది. భద్రతా దళాలు కట్టుదిట్టమైన బందోబస్తును చేపట్టాయి. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వాతావరణంపై కీలక ప్రభావం చూపబోతోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నియోజకవర్గానికి ఉన్న ప్రాధాన్యం, పోటీదారుల బలం, పోలింగ్ శాతం అంశాల కలయిక ఫలితంపై తీవ్రమైన ఉత్కంఠను సృష్టించాయి. ప్రచార యుద్ధంలో ఎవరు మరింత ఆధిపత్యం చూపారన్నదాని మీదే తుది తీర్పు ఆధారపడనుంది. ఎన్నికల ప్రక్రియ పూర్తవడంతో ఇప్పుడు అన్ని చూపులు కౌంటింగ్ కేంద్రానికే పరిమితమయ్యాయి. క్షణక్షణం రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు, చర్చలు, విశ్లేషణలు మారుతున్నాయి. ఓట్ల లెక్కింపు ప్రారంభమైన తర్వాత తొలి రౌండ్ల నుంచే ఆధిక్యంపై స్పష్టత వచ్చే అవకాశముండటంతో అభ్యర్థులు, పార్టీలు మరియు కార్యకర్తలు ఆసక్తిగా ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. మొత్తం మీద శుక్రవారం ఉదయం నుంచి జూబ్లీహిల్స్ పేరు రాష్ట్రవ్యాప్తంగా మళ్లీ రాజకీయ కేంద్రబిందువుగా మారనుంది.

# టెట్ షెడ్యూల్ విడుదల

## సర్వీస్ టీచర్లకు మరోసారి అవకాశం

- టీజీ టెట్ షెడ్యూల్ అధికారికంగా విడుదల
- నవంబర్ 15 నుండి 29 వరకు దరఖాస్తుల స్వీకరణ
- జనవరి 3 నుండి 31 వరకు ఆన్‌లైన్ పరీక్షలు
- సుమారు 45 వేల మంది సర్వీస్ టీచర్లకు పరీక్ష రాయే అవకాశం
- దరఖాస్తు ఫీజు రూ.1000గా నిర్ణయం
- తగ్గించాలని డిమాండ్



హైదరాబాద్, నవంబర్ 13: తెలంగాణ టీచర్ల అర్హత పరీక్ష (టీజీ టెట్) షెడ్యూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం గురువారం విడుదల చేసింది. పూర్తి వివరాలతో అధికారిక నోటిఫికేషన్‌ను శుక్రవారం వెలువరించనున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. జూన్‌లో నిర్వహించిన తొలి విడత పరీక్షల్లో సర్వీస్ టీచర్లకు అవకాశం ఇవ్వకపోవడంతో, వారి కోసం ప్రత్యేకంగా రెండో విడత పరీక్షలను నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దరఖాస్తుల స్వీకరణ నవంబర్ 15 నుంచి 29 వరకు ఆన్‌లైన్ విధానంలో కొనసాగనుంది. పరీక్షలు 2026 జనవరి 3 నుండి 31 వరకు పూర్తిగా ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇటుక ముందుగా టెట్ అర్హత పొందని సుమారు 45 వేల మంది సర్వీస్ టీచర్లు ఈ విడతలో పరీక్ష రాయనున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వారికి ఈ అవకాశం కల్పించబడింది. అయితే టెట్ దరఖాస్తు ఫీజును రూ.1000గా నిర్ణయించడంతో పేద, మధ్యతరగతి అభ్యర్థులు ఇబ్బందులకు గురవుతారని డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగా ఫీజును రూ.300లకు తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. దీనిపై ప్రభుత్వం పునర్విచారణ చేయాలనే అభ్యర్థనలు కూడా వెల్లువెత్తుతున్నాయి. టెట్ షెడ్యూల్ విడుదలతో రాష్ట్రవ్యాప్తంగా టీచర్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థుల్లో చురుకుదనం పెరిగింది. నోటిఫికేషన్ విడుదలైన వెంటనే ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభంకానుంది.

## ఆర్టీసీలో రెవెన్యూ పెంచుకోవడానికి అవకాశాలు అన్వేషించాలి: మంత్రి పొన్నం



హైదరాబాద్. హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న కొత్త కాలనీ లకు అనుగుణంగా బస్సు రూట్ లు పెంచేలా స్టడీ చేయండి. సంస్థ రెవెన్యూ పెంచుకోవడానికి అవకాశాలు అన్వేషించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం నాడు అయన -ఆర్టీసీ ఉన్నతాధికారుల సమీక్షా సమావేశం లో మాట్లాడారు. మంత్రి మాట్లాడుతూ కారుణ్య నియామకాల కింద నియమించిన కండక్టర్ ల ప్రొవిజన్ పిరియడ్ 3 సంవత్సరాల నుండి 2 సంవత్సరాలకు తగ్గించేలా పరిశీలించండి. కష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపో లపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి. లాభాల్లోకి వచ్చేలా ఆయా డిపోలకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి. అరంఘార్ లో అధునాతన బస్సు టెర్మినల్ నిర్మాణం కోసం ఆర్టీసీ , పోలీస్ శాఖల భూ బదలాయింపు పై చర్చించాలనిఅన్నారు. నగరంలో కొత్త బస్సు డిపో లకు స్థల పరిశీలన చేసి జిల్లా కలెక్టర్ తో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలి. బస్సు ప్రమాదాలు తగ్గించడానికి డ్రైవర్ మానిటరింగ్ సిస్టం అమలు చేయాలి. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ఫోర్త్ సిటీ లో బస్ టెర్మినల్ ఏర్పాటు ,బస్సు సౌకర్యాల పై అధ్యయనం చేయాలి. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కండక్టర్ లు ,డ్రైవర్లు ఇతర ఉద్యోగులతో జూమ్ సమావేశం నిర్వహిస్తానని అన్నారు.

## కశ్మీరీలపై ఉగ్ర ముద్ర వేయొద్దు : సీఎం ఒమర్ అబ్దుల్లా



శ్రీనగర్ : కశ్మీరీలపై ఉగ్రవాద ముద్ర వేయవద్దని జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా కోరారు. ఢిల్లీలోని ఎర్ర కోట వద్ద ఈ నెల 10న జరిగిన పేలుడును ఆయన ఖండించారు. ప్రజలు శాంతి, సోదరభావాలను పాటించాలని పిలుపునిచ్చారు. అమాయకులను అత్యంత క్రూరంగా చంపడాన్ని ఏ మతమూ సమర్థించదన్నారు. కశ్మీర్‌లో అందరూ ఉగ్రవాదులు కాదని, ప్రతి ఒక్కరూ ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నవారు కాదని తెలిపారు. అందరినీ ఒకే గాటన కట్టి, ఉగ్రవాదులుగా ముద్ర వేయడం సమంజసం కాదన్నారు. టెర్రరిస్ట్ అనే ముద్ర వేయడం వల్ల ప్రజలను సరైన దారిలో నడిపించడం మరింత కష్టమవుతుందని చెప్పారు.

# బట్టబయలైన ఉగ్రదాడి

(మొదటి పేజీ తరువాయి)



రిసిన్‌ను ఎక్కడ, ఎలా వినియోగించాలన్న దానిపై దర్యాప్తు నడుస్తోంది. విచారణలో, రిసిన్‌ను ప్రసాదాల్లో కలిపి పంచడం ద్వారా భారీ ప్రాణనష్టం కలిగించే యత్నం కూడా చేశారని సమాచారం.

### పీడీఎఫ్ రూపంలో పంపిన సూచనలు

పాక్-అఫ్ఘాన్ సరిహద్దు ప్రాంతంలో ఉన్న అబు ఖదీజా సూచనల మేరకే మొయినుద్దీన్ వ్యవహరించే వాడని అధికారులు చెబుతున్నారు. ఎక్కువమంది ప్రాణాలు కోల్పోయేలా మాస్ కిల్లింగ్ చేయాలని ఖదీజా ఆదేశించాడట. ఈ లక్ష్యంతో రిసిన్ తయారీ విధానం ఉన్న పత్రాలను టెలిగ్రామ్ ద్వారా పీడీఎఫ్‌గా పంపించాడని తెలుస్తోంది. ఈ సమాచారం ఆధారంగా మొయినుద్దీన్ ఇంటర్నెట్‌లో పరిశీలించి రిసిన్ తయారీపై అవగాహన పెంచుకున్నాడు. రుచి లేని ఈ రిసిన్ సైనైడ్ కంటే ఘాతుకమని అధికారులు చెబుతున్నారు. ఆముదం గింజల లోపల ఉండే తెల్లటి విత్తన భాగం నుంచే దీన్ని తయారు చేసే వీలు ఉంటుంది. ఇందుకోసం మొయినుద్దీన్ మార్కెట్ నుంచి చిన్న పల్ప్ ఎక్స్‌ట్రాక్టర్ కొనుగోలు చేసి ఇంట్లోనే పెట్టుకున్నాడు. తన షావర్మా సెంటర్ కారణంగా ఈ యంత్రం తన వద్ద ఉండటం ఎవరికీ అనుమానం రాకుండా సహాయపడుతుందని భావించాడట. ఏటీఎస్ సోదాల్లో పీడీఎఫ్ పత్రాల ప్రతులు మరియు పల్ప్ ఎక్స్‌ట్రాక్టర్ స్వాధీనం అయ్యాయి. మొయినుద్దీన్ రిసిన్ తయారీలో ఉన్నప్పటికీ దాని వినియోగంపై ఖదీజా ఆదేశాల కోసం వేచి ఉన్నాడు. అయితే సులేమాన్, సలీం ఖాన్ మాత్రం మరింత దారుణమైన పథకాన్ని ప్రతిపాదించారు. రిసిన్‌ను ప్రసాదాల్లో కలిపి పండుగలు, ఊరేగింపుల్లో పంచితే పెద్దఎత్తున ప్రాణనష్టం కలిగించవచ్చని వారు మొయినుద్దీన్‌ను ప్రేరేపించారని దర్యాప్తులో బయటపడింది. కానీ ఖదీజా అనుమతి రాకుండా ఏ చర్యలు తీసుకోరాదని మొయినుద్దీన్ వారిని ఆపాడట. గత రెండు సంవత్సరాలలో మొయినుద్దీన్ అనేకసార్లు అహ్మదాబాద్ వెళ్లినట్లు సమాచారం. సెప్టెంబరులో ఓ హొటల్‌లో బస చేసి, గుర్తుతెలియని వ్యక్తి నుంచి నగదు తీసుకున్నట్లు విచారణలో వెల్లడించాడు. ఈ లావాదేవీ వెనుక మరికొందరు ఉన్నారనే అనుమానం బలపడింది.

### ఖమ్మంతో సంబంధాలు

మొయినుద్దీన్ పదో తరగతి వరకు ఖమ్మంలో నేర్చుకున్నాడు. కుటుంబం తరువాత హైదరాబాద్‌కు వచ్చినా, ఇంకా ఖమ్మంలో బంధువులు ఉండటంతో అతను అక్కడ ఎవరితోనైనా సంబంధాలు కొనసాగించాడా అనే కోణంలో దర్యాప్తు సాగుతోంది. గురువారం ఏటీఎస్ అధికారులు హైదరాబాద్ రాజేంద్రనగర్ ఫోర్ట్ వ్యూ కాలనీలోని అతని ఇంటిని తనిఖీ చేసి డైరీ, పుస్తకాలు, ముడిపదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. రిసిన్‌ను ఎక్కడ, ఎలా వినియోగించాలన్న దానిపై దర్యాప్తు నడుస్తోంది. విచారణలో, రిసిన్‌ను ప్రసాదాల్లో కలిపి పంచడం ద్వారా భారీ ప్రాణనష్టం కలిగించే యత్నం కూడా చేశారని సమాచారం.

# పెట్టుబడుకు ఆహ్వానం

సీఎం, గత 23 నెలల్లో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఎత్తిచూపారు.

### పెట్టుబడిదారులకు అందరి సహకారం

“తెలంగాణకు గత 35 ఏళ్లలో కాంగ్రెస్‌తోపాటు అనేక పార్టీలు, ప్రభుత్వాలు నాయకత్వం వహించాయి. కానీ పెట్టుబడులు, పెట్టుబడిదారులకు అందరూ ఎప్పుడూ మద్దతుగా నిలిచారు. భారత్‌లో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖద్వారం. GCCలకు గేమ్‌స్థానంగా ఉన్న ఈ నగరంలో పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి. మహిళా సాధికారత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధి, అత్యుత్తమ జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడమే మా ప్రధాన లక్ష్యం” అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

### చైనా ప్లస్-1కు తెలంగాణ సమాధానం

గత 23 నెలల్లో అనేక అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టినట్టు వివరించిన సీఎం, 30 వేల ఎకరాల్లో నిర్మితమవుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే కొత్త తరహా నగరంగా మారనుందని తెలిపారు. మూసీ నది పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయ్, సియోల్ రివర్‌ఫ్రంట్‌లను తలపించేలా హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త ఊపిరి పీల్చుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ఓఆర్ ఆర్-ఆర్ ఆర్ ఆర్ మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి మెగా ఇన్‌ఫ్రా ప్రాజెక్టులు వేగంగా పురోగమిస్తున్నాయి. చైనా ప్లస్-1 వ్యూహానికి తెలంగాణ గ్లోబల్ సమాధానం అవుతుందని సీఎం హామీ ఇచ్చారు.

## పుణేలో కంటైనర్లు ఢీకొని భారీగా మంటలు..

పుణే-బెంగళూరు జాతీయ రహదారిపై నవలే వంతెన సమీపంలో గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది దుర్మరణం చెందగా, 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. రెండు కంటైనర్ లారీలు ఒకదానికొకటి ఢీకొనడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ సమయంలో కంటైనర్ల మధ్యలో కారు చిక్కుకుపోవడంతో అందులో ప్రయాణిస్తున్న వారంతా సజీవదహనమయ్యారు. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసు బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. అగ్నిమాపక యంత్రాల ద్వారా మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఒక కంటైనర్ అతి వేగంగా వచ్చి పలు వాహనాలను ఢీకొంటూ ముందుకు దూసుకెళ్లి మరో కంటైనర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మంటలు వ్యాపించాయని, అదే సమయంలో వాటి మధ్యలో చిక్కుకున్న కారు కూడా మంటల్లో కాలిపోయిందని పోలీసులు తెలిపారు. మృతులను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వెల్లడించారు. “సతారా నుంచి ముంబై వైపు వెళుతున్న ఒక కంటైనర్ ట్రక్ బ్రేక్ ఫెయిల్ అవ్వడం వల్ల అదుపు తప్పిందని తెలిసింది. ఆ ట్రక్ ఏడు నుంచి ఎనిమిది వాహనాలను ఢీకొట్టింది. చివరకి మరో పెద్ద కంటైనర్ ట్రక్కును బలంగా ఢీకొంది. ఒక కారు వాటి మధ్యలో చిక్కుకుని నుజ్జునుజ్జు అయింది... మంటల్లో కాలిపోయింది” అని సంఘటనా స్థలానికి చేరుకున్న ఒక పోలీసు అధికారి తెలిపారు. అతివేగం, బ్రేక్ ఫెయిల్ కావడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమికంగా నిర్ధారించామని ఆయన పేర్కొన్నారు.

## ఈ కాలుష్యానికి మాస్కులు కూడా సరిపోవు

### ఢిల్లీ వాయు కాలుష్యంపై సుప్రీం ఆగ్రహం

### అత్యంత ప్రమాదకర స్థాయికి వాయు కాలుష్యం

### శాశ్వత నష్టం చేసే స్థాయిలో ఉందని హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబర్ 13: దేశ రాజధాని ఢిల్లీ వాయు కాలుష్యంతో ఊపిరాడని స్థితికి చేరుకున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు గురువారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రస్తుతం ఢిల్లీలో నెలకొన్న కాలుష్య పరిస్థితులకు సాధారణ మాస్కులు కూడా రక్షణ ఇవ్వలేవని వ్యాఖ్యానిస్తూ, ఇది సాధారణ సమస్య కాదని కోర్టు స్పష్టం చేసింది. వీడియో కాన్ఫరెన్సింగ్ సౌకర్యం ఉన్నప్పటికీ సీనియర్ న్యాయవాదులు కోర్టుకు ప్రత్యక్షంగా హాజరవడం ఎందుకని జస్టిస్ పీఎస్ నరసింహ ప్రశ్నించారు. ఢిల్లీలో ఉన్న తీవ్రమైన గాలి నాణ్యత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వర్చువల్ హాజరు తప్పనిసరిగా చేసుకోవాలని ఆయన సూచించారు. కాలుష్య ప్రభావం తక్షణమే కాకుండా శాశ్వత నష్టాలకు దారితీసే ప్రమాదం ఉందని న్యాయమూర్తి హెచ్చరించారు. ఈ స్థాయి వాయు కాలుష్యం కేవలం ప్రజల ఆరోగ్యానికే కాదు, కోర్టు కార్యకలాపాలపైనా ప్రభావం చూపుతుందని తెలిపారు. ఈ పరిస్థితిని వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందని భావించిన కోర్టు, ఈ వ్యవహారాన్ని ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)తో చర్చించనున్నట్లు వెల్లడించింది. ఢిల్లీ వాయు కాలుష్య సమస్యను అత్యవసరంగా తీసుకుని చర్యలు చేపట్టాలని కోర్టు అస్పష్టంగా సంకేతం ఇచ్చింది.



## అమెరికా షట్‌డౌన్‌కు తెర

లభించింది. అంతకు మూడురోజుల ముందే సెనేట్ కూడా దీనికి అనుమతి ఇచ్చింది. రెండు సభల ఆమోదం అనంతరం అధ్యక్షుడు సంతకం చేయడంతో షట్‌డౌన్ అధికారికంగా ముగిసింది. ఫెడరల్ నిధుల బిల్లు సెప్టెంబర్ 30 అర్ధరాత్రి వరకు ఆమోదం పొందాల్సి ఉండగా, డెమోక్రాట్లు వెనక్కి తగ్గకపోవడంతో బిల్లు నిలిచిపోయింది. దీంతో వైట్‌హౌస్ ప్రభుత్వ షట్‌డౌన్‌ను ప్రకటించింది. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా అనేక రంగాలపై తీవ్ర ప్రభావం చూపింది. ప్రభుత్వ ఉద్యోగుల్లో లక్షలాది మంది జీతం లేకుండా రోజువారీ పనులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా విమానయాన రంగంలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎయిర్ ట్రాఫిక్ నియంత్రకులు, భద్రతా సిబ్బంది అనారోగ్య కారణాలతో విధులకు హాజరు కాకపోవడంతో పలువురు విమానాశ్రయాల్లో రాకపోకలు తీవ్రంగా ఆలస్యమయ్యాయి. పైలట్లు, సిబ్బందిపై అదనపు ఒత్తిడి ఏర్పడటంతో ప్రభుత్వం అత్యవసరంగా విమాన సేవల్లో కోతలు విధించాల్సి వచ్చింది. ఈ 43 రోజుల షట్‌డౌన్ అమెరికా చరిత్రలోనే అత్యధిక కాలం కొనసాగినది. ఆర్థిక వ్యవస్థపై, సామాన్య ప్రజల జీవనంపై ఇది మోపిన భారాన్ని నిపుణులు ఆందోళనగా పరిశీలిస్తున్నారు. ఫండింగ్ బిల్లుపై అధ్యక్షుడి సంతకంతో ఈ సంక్షోభం నుంచి దేశం బయటపడినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

# ఘనంగా యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వంశీ జన్మదిన వేడుకలు..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యుడు మదమంచి నాగ వంశీ  జన్మదినాన్ని పురస్కరించుకుని,మియాపూర్ పరిసర ప్రాంతాల్లో అన్నదానం, బెడ్‌షీట్ ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. మానవ సేవే మాధవ సేవ" అనే మహోన్నత స్ఫూర్తితో ,ట్రస్ట్ సభ్యులు ప్రేమ, కరుణ, సేవా భావాలతో ముందుకు వచ్చి మియాపూర్  వివేకానంద ఆశ్రమంలో ఉన్న అనాథ పిల్లలు, వృద్ధాశ్రమంలోని వృద్ధులకు భోజన వితరణ చేయగా, నిరుపేదలు, ఫుట్‌పాత్‌లపై నిద్రించే ఆశ్రయం లేని వారికి బెడ్‌షీట్లు పంపిణీ చేశారు.అనంతరం కేక్ కటింగ్ వేడుకలను నిర్వహించి, పిల్లలతో ,వృద్ధులతో ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమాలు పుట్టినరోజు వేడుకలకు మానవతా విలువల నూతన అర్థాన్ని ఇచ్చాయి. యలమంచి ఉదయ్ కిరణ్ సమాజ సేవను ఒక బాధ్యతగా కాకుండా,ఒక జీవన విధానంగా ఆచరిస్తున్నారు.తన ప్రేరణాత్మక నాయకత్వంలో ఈ ట్రస్ట్,అనాథలు, వృద్ధులు, విద్యార్థులు, నిరుపేదలు అనే భిన్న వర్గాల ప్రజలకు అన్నదానం, వస్త్రదానం, విద్యా సహాయం, వైద్య సహాయం వంటి కార్యక్రమాల ద్వారామానవత్వానికి కొత్త దిశను చూపుతోంది. ట్రస్ట్ ప్రతి కార్యక్రమం ఒక స్ఫూర్తిదాయక సేవా యజ్ఞం లా నిలుస్తోంది అని తెలిపారు. ఈ కార్యక్రమాలలోమన్నేపల్లి సాంబశివరావు , యలమంచి ఉదయ్ కిరణ్ , మదమంచి వంశీ, సుబ్బు, గోకినేపల్లి రమేష్,



ప్రవీణ్, రత్నచారి, వినోద్, కామినేని వాసు, సతీష్, సాయి నిఖిల్, వసంతరావు, వినయ్, భార్గవ్, నాని కరి, నాగ సాయి తదితరులు సేవా స్ఫూర్తితో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.



## అయ్యప్ప మహాపడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :  లింగంపల్లి వాస్తవ్యులు పిల్లి అనిల్ కుమార్  18వ మహా పడిపూజ పురస్కరించుకొని వారి నివాసంలో ఏర్పాటు చేసిన మహా పడిపూజ కార్యక్రమం లో పాల్గొని స్వామి వారి భజన పాటలతో భక్తుల పారవశ్యం తో ఆహ్లాదకరమైన వీనుల ఇంపైన సంగీతంతో  ముగిసింది. పిల్లి అనిల్ కుమార్ వారికి వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాల దారులు గుర్ల తిరుమలేష్ , పవన్ గౌడ్, శేఖర్, సుమన్ గౌడ్, నరేందర్ గౌడ్, వద్దే శ్రీనివాస్, నరసింహ గౌడ్.. తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహాల నిర్మూలన కై అవగాహన కార్యక్రమం..

### ఐసిడిఎస్ సూపర్ వైజర్ కోమల బాయి శేరిలింగంపల్లి ఆదిత్య నగర్ సెక్టార్..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : పురాతన కాలం నుండి బాల్య వివాహం ఆచరించబడుతోంది, చిన్నపిల్లలు, టీనేజర్లు వారి శారీరక,మానసిక పరిపక్వతకు ముందే వివాహం చేసుకుంటారు. కొంతమంది తల్లిదండ్రులు బాల్య వివాహానికి అంగీకరించడానికి అనేక కారణాలు ఉన్నాయని ఐసిడిఎస్ సూపర్ వైజర్ కోమల బాయి శేరిలింగంపల్లి ఆదిత్య నగర్ సెక్టార్  తెలిపారు. మియాపూర్ డివిజన్ మక్తా మహబూబ్ పేట్ పాఠశాలలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొన్ని కారణాలు ఆర్థిక అవసరం, వారి కుమార్తెలకు పురుషుల రక్షణ, పిల్లలను కనడం లేదా అణచివేసే సాంప్రదాయ విలువలు, నిబంధనలు కావచ్చు. యునిసెఫ్ ప్రకారం, బాల్య వివాహం అనేది 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న అమ్మాయి లేదా అబ్బాయి వివాహంగా నిర్వచించబడింది. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు వివాహం చేసుకున్నట్లుగా భాగస్వామితో నివసించే అధికారిక వివాహాలు, అనధికారిక సంఘాలను సూచిస్తుంది. భారతదేశంలో, బాల్య వివాహ నిషేధ చట్టం, 2006 ప్రకారం.. ఒక పిల్లవాడిని "పురుషుడు ఇరవై ఒక్క సంవత్సరాలు పూర్తి చేయని వ్యక్తి.స్త్రీ పద్దెనిమిది సంవత్సరాలు పూర్తి చేయని వ్యక్తి"గా నిర్వచించారు. చట్టబద్ధమైన వయస్సు పరిమితి కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల మధ్య జరిగే ఏదైనా వివాహం చెల్లదని, చెల్లదని కూడా ఈ చట్టం ప్రకటిస్తుంది. మైనర్ల మధ్య బాల్య వివాహాలను అనుమతించడం లేదా నిర్వహించడం లేదా పెద్దలతో మైనర్లను వివాహం చేసుకోవడం వంటి వివిధ నేరాలకు కూడా ఈ చట్టం శిక్షలను అందిస్తుంది. అయినప్పటికీ, దేశవ్యాప్తంగా బాల్యవివాహాలు ఇప్పటికీ విస్తృతంగా ఉన్నాయి. రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, జార?ండ్, ఛత్తీస్ గఢ్, బీహార్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఐ సి డి ఎస్ ప్రాజెక్టు వంటి రాష్ట్రాలు ఇప్పటికీ మహిళల సగటు వివాహ



వయస్సు చట్టబద్ధమైన పద్దెనిమిది కంటే తక్కువగా ఉన్నాయి. బాల్యవివాహాలు ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు కూడా అధిక జనాభా కలిగి ఉన్నాయి. భారతదేశంలో బాల్యవివాహాలు జనాభా నియంత్రణకు తీవ్రమైన ప్రభావాలను కలిగి ఉన్నాయి. ఎందుకంటే కౌమారదశలో ఉన్న వధువులకు అధిక సంతానోత్పత్తి, అనేక అవాంఛిత గర్భాలు ఉండే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమం లోశేరిలింగంపల్లి ప్రాజెక్ట్ ఆదిత్య నగర్ సెక్టార్ ఐ సి డి ఎస్ సూపర్వైజర్ కోమల్ బాయ్, జెడ్ పి ఏచ్ ఎస్ ఏచ్ ఏం, శ్రీకాంత్, భాగ్య రేఖ, టీచర్స్, ఐ సి పి ఎస్ సరస్వతి, అశ్రీత ఎన్ జి ఓస్ శ్వేత, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



## పిఎస్ వై కన్వెన్షన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న..సిహెచ్ యాదయ్య

వార్త మిర్రర్  రంగారెడ్డి జిల్లా  ప్రతినిధి నవంబర్ 13 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో నూతనంగా నిర్మించిన పిఎస్ వై కన్వెన్షన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య వారితో పాటుగా బిసి సెల్ మహేశ్వరం మండల్ అధ్యక్షులు బొల్లు కుమార్ యాదవ్ మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్  మహేశ్వరం మండలం యూత్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బాలకృష్ణ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు తదిరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి నవంబర్ 13 మిర్రర్ వార్త:– రైతులు తమ కష్టార్జిత పంటకు సరైన మద్దతు ధర పొందేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రైతులకు పిలుపు నిచ్చారు.కల్వకుర్తి మండలంలోని మార్చాల మరియు జీడిపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యాన్ని రైతులు దళారీలకు కాకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లి విక్రయించాలని సూచించారు. ఈ విధంగా రైతులు ప్రభుత్వ మద్దతు ధర పొందడం ద్వారా నష్టాలను నివారించవచ్చని చెప్పారు.రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే గన్ని సంచుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు."రైతుల ప్రయోజనార్థం ఏర్పాటు



చేసిన ఈ కొనుగోలు కేంద్రాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలి.అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు అందరికీ న్యాయం: కెఎల్‌ఆర్

### -రేపటి జూబ్లీహిల్స్ 'ఫలితం- విజయం" కాంగ్రెస్ దే

### ప్రచారం చేసిన మహేశ్వరం నియోజకవర్గ సేనకు ధన్యవాదాలు



వార్త మిర్రర్  రంగారెడ్డి జిల్లా  ప్రతినిధి నవంబర్ 13 : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులు అధైర్యపడొద్దని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ తుక్కుగూడ కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా కేఎల్‌ఆర్ స్పందించారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇంటి నిర్మాణం చేయకున్నా... ఫోన్ నంబర్ తప్పుగా ఇచ్చినా.. ఆధార్ కార్డ్ అప్ డేట్ లేకున్నా... ఇందిరమ్మ ఇళ్లకు ఇచ్చే డబ్బులు జమ కావటం లేదని తెలిపారు. సంబంధిత హౌసింగ్ అధికారులతో ఆయన మాట్లాడారు. కొన్ని టెక్నికల్ ప్రాబ్లమ్స్ ను గుర్తించి పేదలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఇళ్లు లేని నిరుపేదలందరికీ కాంగ్రెస్ హయాంలోనే పక్కా ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు లక్ష్మారెడ్డి.జూబ్లీహిల్స్ హస్తనిదే రేపు జరిగే ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని కిచ్చెన్న ఆశాభావం వ్యక్తం చేశారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి హయాంలో దాదాపు 70శాతానికి పైగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయన్నారు.

# కురుమూర్తి స్వామి ఆశీస్సులు ప్రజా ప్రభుత్వంపై ఉండాలి....



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : పేదల తిరుపతి మీసాల రాయుడు కురుమూర్తి స్వామి వారి సేవలో స్పీకర్ గడ్డం  ప్రసాద్, అనిల్ కుమార్ యాదవ్  కురుమూర్తి స్వామి ఆశీస్సులు ప్రజా ప్రభుత్వంపై ఉండాలని శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బ్రహ్మోత్సవం సందర్భంగా స్పీకర్ తో పాటు మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి. శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం స్పీకర్ విలేకరులతో మాట్లాడారు. ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో ఆ భగవంతుడు ముఖ్యమంత్రి,



ప్రజా ప్రభుత్వం కి శక్తి ప్రసాదించాలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరియు రెండోవ సారి అధికారంలోకి రావాలని కోరినట్లు తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గంకి విచ్చేసిన స్పీకర్ ప్రసాద్ కుమార్, అనిల్ కుమార్ యాదవ్ లను టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్ నివాసంలో స్థానిక ఎంఎల్ఏ జీఎంఆర్ సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మేఘ రెడ్డి, ఎన్నం శ్రీనివాస్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న..సిహెచ్ యాదయ్య

వార్త మిర్రర్  రంగారెడ్డి జిల్లా  ప్రతినిధి నవంబర్ 13 : మహేశ్వరం నియోజకవర్గం పరిధిలో ఉన్న అమీర్‌పెట్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య వారితో పాటుగా మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్, మహేశ్వరం మండలం యూత్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బాలకృష్ణ  తదిరులు పాల్గొన్నారు

# చేనేత సమస్యలు  పరిష్కరించాలని తహసిల్దార్ కు వినతిపత్రం అందజేత

సంస్థాన్ నారాయణపూర్ నవంబర్ 13

వార్త మిర్రర్: నారాయణపురం చేనేత పరిశ్రమలు అభివృద్ధి చేయాలని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకుడు కర్నాటి మారయ్య ప్రభుత్వాన్ని కోరారు. సంస్థాన్ నారాయణపురం తహసీల్దార్ కు వినతిపత్రం గురువారం అందజేశారు ఈ సందర్భంగా కర్నాటి మారయ్య మాట్లాడుతూ, చేనేత కార్మికులకు రూ ఒక లక్ష లోపు బ్యాంకు రుణాలను మాఫీ చేస్తామని 14 నెలల క్రితం ప్రకటించి ప్రభుత్వం ఇప్పటికీ మాఫీ చేయలేదని తెలిపారు. చేనేత కార్మికులకు నేతన్న భరోసా పథకంలో మగ్గం వేసే వారికి ఏడాదికి రూ.18000, అనుబంధ కార్మికుడికి రూ.6000 చొప్పున బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని ప్రకటించి ఇప్పటికీ ఆ పథకాన్ని తెలిపారు. నేతన్నకు భరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు. చేనేత సహకార సంఘాలు అప్పుల్లో కూరుకపోయినందున సంఘాల అప్పులన్నీ మాఫీ చేయాలని నూతనంగా క్యాష్ క్రెడిట్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. చేనేత సహకార సంఘాలకు 2018 లో ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా వాయిదా వేస్తూ వస్తున్నారని తెలిపారు. సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి నూతన పాలకవర్గాలకు బాధ్యతలు అప్పగించాలని కోరారు. వ్యవసాయం తర్వాత అత్యధిక మందికి ఉపాధి కల్పించే చేనేత పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కోరారు. చేనేత పై జిఎస్టిని పూర్తిగా ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో చేనేత కార్మికులు పగిడిమర్రి విష్ణు, గంజి వేణు, పొట్టబత్తిని రాజు, సంగిశెట్టి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.






## అయ్యప్ప స్వాముల సన్నిధాన పనులు పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్  రంగారెడ్డి జిల్లా  ప్రతినిధి నవంబర్ 13 : మహేశ్వరం మండలం కొత్వాల్ చెరువు తాండ గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్వాల్ చెరువు కట్టపై గతంలో ఇంద్రారెడ్డి ట్రస్ట్ ద్వారా పట్లోళ్ల కార్తీక్ రెడ్డి  నిర్మించిన పరమేశ్వరుని 40 అడుగుల భారీ విగ్రహం పక్కన అయ్యప్ప స్వాముల సౌకర్యార్థం నూతనంగా నిర్మిస్తున్న సన్నిధాన నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డ అనంతరం మాట్లాడుతూ  వీలైనంత త్వరగా సన్నిధాన పనులు పూర్తి చేసి స్వాములకు అందివ్వాలని మాలదారణ సమయంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలోడీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి  పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోచారం సుధాకర్ రెడ్డి  మాజీ కో ఆప్షన్ సభ్యులు ఆదిల్ అలీ  పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్  వద్ది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## మానికేశ్వరీ నగర్ బస్తీలో ఘనంగా అయ్యప్ప పడిపూజ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 13.... మాణికేశ్వరం నగర్ లో బస్తీ లోని 7 టెంపుల్స్ లో శ్రీ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ గురువారం ఘనంగా నిర్వహించారు.గురు స్వామి జి.వెంకటేష్ (ఆర్టీఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన సహదేవ గురుస్వామి భజన మండలి ఈ పూజా కార్యక్రమంలో మొదటగా గణపతి పూజ, సుబ్రహ్మణ్య స్వామి పూజ, అయ్యప్ప పడి పూజలను భక్తిశ్రద్ధలతో జరిపించారు. స్వామికి పంచామృతాలు, పండ్లు, పూలు వంటి 18 రకాల వస్తువులతో అభిషేకాలు నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ 100 మంది అయ్యప్ప మాలదారులు ఆలపించిన అయ్యప్ప భక్తి గీతాలతో పూర్తిగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అయ్యప్ప భజనలు, కీర్తనలతో ఈ ప్రాంతమంతా మార్మోగింది. ఈ పూజా కార్యక్రమంలో సెవెన్ టెంపుల్ చైర్మన్ గండికోట విజయ్ కుమార్, గురుస్వాములు వి.సహదేవ, వరికుప్పల లక్ష్మణ్ (ఆర్టీఏ), గండికోట ఆనంద్ కుమార్, చంద్రమౌళి,జి కుమార్, జి.రవితేజ, వి.శ్యామ్, ఆనంద్ కుమార్, లక్ష్మణ్, ఎల్లయ్య, ఎ.కృష్ణ, ఎ.గణేష్,స్వాములు నాగరాజు,రామ్ చరణ్,మణి , సాయి, రాము. , నరహరి, సతీష్, శివ ,చింటు,నరహరి,శ్రీను స్వాములు తదితరులున్నారు.



## చదువుతోపాటు క్రీడాల్లో రాణించాలి

### ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ నవంబర్ 13:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ నందు గల (ఎంజేపీటీబీసీఆర్) గురుకుల పాఠశాల, కళాశాల దామరచర్ల నందు నిర్వహించిన జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నమిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసి పాఠశాల వసతుల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల్లో శారీరకంగానే కాకుండా మానసికంగా బలంగా ఉండేందుకు ఇలాంటి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నందుకు ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం తెలంగాణలో విద్యకు ప్రాధాన్యతనిస్తూ విద్యా విధానాన్ని బలోపేతం చేసేందుకు ఎంతో కృషి చేస్తుందన్నారు.విద్యార్థులు అందరూ ధృడ సంకల్పంతో మంచిగా చదువుకొని కుటుంబాలకు, మిర్యాలగూడకు పేరు ప్రఖ్యాతలు తీసుకుని రావాలన్నారు. అలాగే మిర్యాలగూడ నియోజకవర్గంలో గురుకుల విద్యార్థులు ఎవరైతే రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధిస్తారో వారికి లక్ష రూపాయల డొనేషన్ అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీసీ రీజినల్ కో ఆర్డినేటర్ స్వప్న, ఎల్. బాలునాయక్, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థ ఔదార్యం

మిర్యాలగూడ , నవంబర్ 13:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు లక్ష రూపాయల విలువైన రిఫరల్ పుస్తకాలు, ల్యాబ్ మెటీరియల్ ను గురువారం కళాశాల ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్ కు నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థ అందజేసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ పేద విద్యార్థులు అత్యధికంగా చదివే ప్రభుత్వ కళాశాలకు పుస్తకాలు, ల్యాబ్ మెటీరియల్ అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి కళ్యాణ్, బోధనేతర, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## లాయర్ వాహనం ధ్వంసం చేసిన పోలీసుల చర్య పై న్యాయవాదుల ధర్నా

మిర్యాలగూడ, నవంబర్ 13:-( వార్త మిర్రర్) నిర్మల్ న్యాయస్థానం పరిసరాల్లో న్యాయవాది పి.అనిల్ కుమార్ వాహనాన్ని పోలీసులు ధ్వంసం చేసిన ఘటనను మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అలుగుబెల్లి భూపతి రెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం విధులను బహిష్కరించి గేటు ముందు ధర్నా చేశారు.అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ పోలిసుల అమానుష చర్య, న్యాయవాద వృత్తి, ఆత్మగౌరవం, స్వాతంత్ర్యం పట్ల నేరుగా చేసిన దాడిగా భావించి బాధ్యులైన పోలీస్ సిబ్బందిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోనుటకు ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ, బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ తక్షణమే స్పందించి బాధిత న్యాయవాదికి అండగా ఉండాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో న్యాయవాదులు కొంక వెంకన్న, గంగా భవాని, కర్ణం లింగయ్య, కుమార్ రెడ్డి, పెంటారెడ్డి, పల్ రెడ్డి రమణారెడ్డి, రెడ్డిపల్లి సైదులు, కిరణ్ కుమార్ రెడ్డి, ఉమాశంకర్, యల్లయ్య, గూడురు శ్రీనివాస్, పరమేష్, టీ. రాంరంగారావు, పెదమాం కిరణ్, రమేష్ నాయక్, వాగ్యా, రాథోడ్ పాల్గొన్నారు

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కేంద్రం మొండి వైఖరి విడనాడాలి

### ఎమ్మెల్యే బిఎల్ఆర్ కేంద్రం రాజ్యాంగ సవరణ చేసైనా రిజర్వేషన్ కల్పించాలి లింగంగౌడ్

మిర్యాలగూడ, నవంబర్ 13:-( వార్త మిర్రర్)బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే బిసిల డిమాండ్ సాధనకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. గురువారం బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు పట్టణంలోని సబ్ కలెక్టరేట్ ముందు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అధ్వర్యంలో బీసీల ధర్మ పోరాట దీక్ష చేశారు. దీక్షను ఉద్దేశించి ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉందనీ అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి రాష్ట్రపతి ఆమోదానికి పంపించిన కూడ నెలల తరబడి బిల్లు గురించి పట్టించుకోవడం లేదని తెలిపారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలో ధర్నా చేసిన కూడా కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. కేంద్రం మొండిగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. బీసీల కోసం కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ తీసుకొస్తుంటే బిజెపి కావాలని కాలయాపన చేస్తుందని అన్నారు. బీసీలకు బిజెపి వ్యతిరేకమని ఆరోపించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ బీసీ రిజర్వేషన్ బిల్లుపై అభిప్రాయం చెప్పాలన్నారు. బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ బీసీ బిల్లు పెట్టాలన్నారు.బీసీ బిల్లును బీసీ ప్రధాని అయిన నరేంద్ర మోడీ ఆమోదించి బీసీల న్యాయమైన రిజర్వేషన్ల డిమాండ్ ను ఆమోదించాలన్నారు. లింగం గౌడ్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రైవేటుగా బిసి బిల్లు పెట్టాలని కోరారు. బిసి అయిన ప్రధాని మోడీ బిసి బిల్లును ఆమోదించి న్యాయమైన రిజర్వేషన్లను కల్పించాలని కోరారు. దీక్షకు అఖిల పక్షం నాయకులు, స్వచ్ఛంద సంఘాలు, కుల సంఘాలు మద్దతు తెలిపాయి. కార్యక్రమంలో



బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, మహేష్ గౌడ్, సందెనబోయిన జయమ్మ, బంటు కవిత, జానపాటి రవి, డాక్టర్ రాజు బీజేపీ పట్టణ అధ్యక్షుడు బంటు గిరి, అంబేద్కర్ యువజన సంఘం కొమ్ము శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు ఎండి షోయబ్, మండల సోములు, పొదిల శ్రీనివాస్ సయ్యద్ ఫారూక్, గాజుల శ్రీనివాస్, చిలుకూరి బాలు, పోలగాని వెంకటేష్, వజ్రగిరి అంజయ్య, నాయుడు, సిపిఐ ధనుంజయనాయుడు, సైదులు, అనిల్, సతీష్, దోనేటి అశోక్, బంటు సైదులు, పాశం శ్రీను, గాలం వెంకన్న యాదవ్, అంతటి రాములు గౌడ్ తాళ్లపల్లి విజయ్, శ్రీనివాస్ యాదవ్, దాసరాజు జయరాజు, ఆర్లపూడి శ్రీనివాస్, దుర్గా భవాని, కలమ్మ, కల్పన, లక్ష్మి పాల్గొన్నారు.

## ఉస్మానియా విశ్వ విద్యాలయం మహిళా వసతి గృహంలో ఆర్ ఓ ప్లాంట్ ప్రారంభం

### క్యాంపస్ లో మౌలిక సదుపాయాల మెరుగుదలలో స్పష్టమైన ముందడుగు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 13....ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మొలుగురం చురుకైన నాయకత్వంలో మౌలిక సదుపాయాలు, విద్యాపరమైన జవాబుదారీతనం రెండింటినీ బలోపేతం చేయడంలో గణనీయమైన, ఏకకాలిక చర్యలు చేపట్టింది. విద్యార్థినుల జీవన నాణ్యతను పెంచే ప్రత్యక్ష చర్యలో భాగంగా, విశ్వవిద్యాలయం క్యాంపస్ మహిళా వసతి గృహంలో కొత్త రివర్స్ ఆస్మోసిస్ (ఆర్.ఓ.) వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్‌ను ప్రారంభించింది.ఈ ప్లాంట్‌ను ఉపకులపతి ప్రొ. కుమార్ మొలుగరం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, ఉపకులపతి ఓ.ఎస్.డి. ప్రొఫెసర్ ఎస్. జితేందర్ కుమార్ నాయక్, లేడీస్ హాస్టల్ డైరెక్టర్ డా. వై. కల్యాణ లక్ష్మి, హాస్టల్స్ అండ్ మెస్సెస్ చీఫ్ వార్డెన్ డా. జి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.పరిపాలన యొక్క విద్యార్థి-కేంద్రీకృత దృక్పథాన్ని నొక్కి చెబుతూ, ప్రొఫెసర్ కుమార్ మొలుగరం మాట్లాడుతూ, "మా విద్యార్థుల, ముఖ్యంగా వసతి గృహాలలో నివసించే వారి శ్రేయస్సు మాకు అత్యంత ప్రాధాన్యత. ఈ.ఆర్.ఓ. ప్లాంట్ అధిక-నాణ్యత గల తాగునీటిని నిరంతరంగా అందిస్తుంది, ఇది మా మహిళా విద్యార్థుల ఆరోగ్యం సౌకర్యానికి నేరుగా దోహదపడుతుంది. ఇది వారి దైనందిన జీవితం మరియు విద్యావిషయక విజయానికి చిన్నదైనా, ముఖ్యమైన పెట్టుబడి" అని అన్నారు.ఆకస్మిక తనిఖీ ద్వారా అంకితభావం పెంపుఈ మౌలిక సదుపాయాల నవీకరణకు తోడు, ప్రొఫెసర్ కుమార్ మొలుగరం ఇటీవల రిజిస్ట్రార్, ఓ.ఎస్.డి.తో కలిసి క్యాంపస్‌లో ఆకస్మిక తనిఖీని నిర్వహించారు. ఈ చర్య జవాబుదారీతనంపై ఉన్నత స్థాయి దృష్టిని ప్రదర్శించింది, విద్యా మరియు పరిపాలనా విధులలోని కీలక ప్రాంతాలపై దృష్టి సారించింది. విద్యాపరమైన క్రమశిక్షణ హామీ: వృత్తిపరమైన బాధ్యతను



పటిష్టం చేస్తూ, బోధనా సిబ్బంది హాజరు, సమయపాలనను నిర్ధారించడానికి ఉపకులపతి, రిజిస్ట్రార్, ఓ.ఎస్.డి. భౌతికంగా హాజరు పత్రాలను పరిశీలించారు...స్టేక్‌హోల్డర్‌లతో సంభాషణ: అధికారులు తమ సవాళ్లు మరియు దృక్కోణాలను అర్థం చేసుకోవడానికి ప్రొఫెసర్లతో చర్చలు జరిపారు. వారి అభిప్రాయాలు, ఫిర్యాదులు, సూచనలను నేరుగా వినడానికి విద్యార్థులతో సంభాషించారు. నివాస పరిస్థితుల పరిశీలన: తనిఖీలో పరిశుభ్రత, నీటి సరఫరా మరియు మొత్తం జీవన వాతావరణాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మెస్ సౌకర్యాల నాణ్యత, పరిశుభ్రత మరియు మౌలిక సదుపాయాలను కూడా సమీక్షించారు.

## ఓయూ లో అకస్మిక తనిఖీ చేసిన వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం

### విద్యార్థుల సంక్షేమం, అకడమిక్ క్రమశిక్షణే లక్ష్యం..విసి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 13.... ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) అకడమిక్ క్రమశిక్షణను పెంపొందించడానికి, క్షేత్రస్థాయిలో పనితీరును అంచనా వేయడానికి ఒక కీలకమైన చర్యగా ఉపకులపతి (వైస్-ఛాన్సలర్) ప్రొఫెసర్ కుమార్ మొలుగరం కృషి చేస్తున్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్‌లోని ఫిజిక్స్, కెమిస్ట్రీ విభాగాలలో అకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ తనిఖీలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, ఉపకులపతి ఓఎస్డీ ప్రొఫెసర్ ఎస్. జితేందర్ కుమార్ నాయక్ లు పాల్గొన్నారు. అకడమిక్ షెడ్యూల్, సంస్థాగత జవాబుదారీతనం సరిగ్గా పాటించబడుతున్నాయో లేదో ధృవీకరించడం ఈ తనిఖీ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నా రు.తనిఖీ వివరాలు:హాజరు తనిఖీ: అధికారులు ఆయా విభాగాల ప్రొఫెసర్ల హాజరు పట్టికలను భౌతికంగా పరిశీలించి, వారి సమయపాలన, హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. తరగతుల పర్యవేక్షణ: అధికారిక టైమ్‌టేబుల్ ప్రకారం లెక్చర్లు, ప్రాక్టికల్ తరగతులు క్రమంతప్పకుండా జరుగుతున్నాయా లేదా అని క్షేత్ర స్థాయిలో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ప్రత్యక్ష సంభాషణ:విద్యార్థి-కేంద్రీకృత విధానానికి కట్టుబడి ఉన్నట్లు... ఉపకులపతి, అధికారులు విద్యార్థులతో ప్రత్యక్షంగా సంభాషించారు. బోధనా నాణ్యత, తరగతుల క్రమం, ఇతర అకడమిక్ అనుభవాలపై వారు విద్యార్థుల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు.విద్యార్థి సంక్షేమ అంచనా:విద్యార్థుల మొత్తం సంక్షేమం గురించి తెలుసుకోవడానికి అకడమిక్ అంశాలతో పాటు ఇతర విషయాలను కూడా ఓయూ



నాయకత్వం పరిశీలించింది. హాస్టల్ వసతులు, మెస్ ఆహారం, పరిశుభ్రత మరియు ఇతర అత్యవసర సౌకర్యాల గురించి చర్చించి, విద్యార్థులు ఎదుర్కొంటున్న సవాళ్లను చర్చించారు.ఈ అకస్మిక పర్యటన అకడమిక్, కార్యాచరణ శ్రేష్ఠత, అత్యున్నత ప్రమాణాలను నిర్వహించాలనే పరిపాలనా కమిట్‌మెంట్‌ను స్పష్టం చేస్తుంది. కీలక కార్యకలాపాలను వ్యక్తిగతంగా పర్యవేక్షించడం ద్వారా, నాయకత్వం బాధ్యతాయుతమైన సంస్కృతిని బలోపేతం చేయాలని, లోపాలను చురుకుగా పరిష్కరించాలని మరియు విద్యార్థి సంక్షేమం, అకడమిక్ సమగ్రతకు ప్రాధాన్యతనిచ్చే వాతావరణాన్ని ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## కృత్యాధార పద్ధతిలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు

అచ్చంపేట నవంబర్ 13 వార్త మిర్రర్ : నాగర్ కర్నూలు జిల్లా ఉప్పునుంతల మండలం దాసర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్నటువంటి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు మీసాల మల్లికార్జున్ మన పరిసరాలలో ఉన్నటువంటి వస్తువులను ఉపయోగించి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తయారుచేసి కృత్యాధార పద్ధతిలో అందరికి అర్థమయ్యే రీతిలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నాడు చింత గింజలు, అగ్గిపుల్లలు, కట్టెపుల్లలు, పిల్లలు ఆదుకునే ఆట వస్తువులతో, దేనికి అవసరం రానటువంటి వాటర్ బాటిల్స్ మూతలు, కాటన్ డబ్బాలు, తదితర వస్తువులతో టీచింగ్ లెర్నింగ్ మెటీరియలను తయారు చేసి విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగించే విధంగా బోధన చేస్తున్నాడు ఒకటవ తరగతి, రెండవ తరగతి, పిల్లలు ఈ కృత్యాధార పద్ధతుల ద్వారా కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగాహారాలు, చాలా ఈజీగా తొందరగా నేర్చుకుంటున్నారని పిల్లల తల్లిదండ్రులు టీచర్ ని అభినందించారు అదేవిధంగా పాఠశాలకు విద్యార్థులు హాజరు కాకపోతే వారిని ఇంటికి వెళ్లి పేరెంట్స్ తో మాట్లాడి పేరెంట్స్ ను ఒప్పించి పిల్లల ని పాఠశాలకు రప్పించి హాజరు శాతం పెరగడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు, పిల్లలతో పాటు కింద కూర్చొని తాను కూడా వారిలో కలసిపోయి పిల్లలు స్వేచ్ఛగా మాట్లాడే విధంగా స్వేచ్ఛగా వాళ్లకు తోచిన వాటిని చెప్పే విధంగా ఉంటూ పిల్లలు ప్రశ్నించే తత్వాన్ని నేర్చుకోవాలని అభిలాషను పెంచుతున్నాడు, ఇలా పిల్లలతో పాటు కింద కూర్చొని వారితో కలిసిపోయి పాఠాలు బోధించడం వలన పిల్లలు పోయి ప్రతి విషయాన్ని ఆసక్తిగా నేర్చుకునే అవకాశం ఎక్కువ కలుగుతుంది, ఈ టీచర్ పాటిస్తున్న కొత్త



కొత్త పద్ధతుల పట్ల పేరేంట్ టీచర్ మీటింగ్ లో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ ఎల్లయ్య, నర సింహా రెడ్డి తదితరులు పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయుడు మల్లికార్జున్ ను ప్రశంసించారు.

## మల్రెడ్డి రాంరెడ్డి నగర్‌లో సీసీ రోడ్ అభివృద్ధి పనులకు శ్రీకారం

### 14 లక్షల రూపాయల వ్యయంతో పనులు ప్రారంభం.

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడ గ్రామం 26 వ డివిజన్ మల్రెడ్డి రాంరెడ్డి నగర్ కాలనీ రోడ్ నంబర్%-%2లో 14 లక్షల జనరల్ ఫండ్స్‌తో సీసీ రోడ్ అభివృద్ధి పనులను కాలనీ వాసులతో కలిసి సీసీ రోడ్ నిర్మాణ పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంటెస్టెంట్ కార్పొరేటర్ నావారు మల్లారెడ్డి అనంతరం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.గత బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి పనులు నిర్లక్ష్యం చెయ్యడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ లోటును భర్తీ చేయడానికి కృషి చేస్తోందని పేర్కొన్నారు.ముఖ్యంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కాలనీలలో అంతర్గత రోడ్లు మరియు మెయిన్ రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు సీసీ రోడ్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసినసీఎం



రేవంత్ రెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు,మహేశ్వరం ఇన్‌చార్జ్ కే.ఎల్.ఆర్ పారిజాత నరసింహ్మారెడ్డి,మున్సిపల్ కమిషనర్ సరస్వతి,డీఈ,ఏఈలకు కాలనీ వాసుల తరఫున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జగన్నాథం యాదగిరి పోతులూరి చారి,మనోహర్ రెడ్డి వెంకటరమణ, బాషా వెంకటేశ్వర్లు,అశోక్ చారి, మహేష్ కాలనీ వాసులు పాల్గొన్నారు



## మోడల్ స్కూల్ కు ఆటోలో విద్యార్థులను చూసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

## నేటి నుండి ఆర్టీసీ బస్సులో వెళ్లేలా ఏర్పాటు

మిర్యాలగూడ నవంబర్ 13:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం తుంగపాడులోని మోడల్ స్కూల్ విద్యార్థులు బస్సు సౌకర్యం లేక ఆటోలలో గుంపులుగా వెళ్తున్న విద్యార్థులను అటుగా వెళ్తున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ చూసి ఆటోను ఆపి విద్యార్థులతో మాట్లాడివెంటనే మిర్యాలగూడ ఆర్టీసీ డిఎంకు ఫోన్ చేసి రేపటి నుంచి ఉదయం 8:30 వరకు మిర్యాలగూడ బస్టాండ్ లో మోడల్ స్కూల్ విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం మోడల్ స్కూల్ కు వెళ్లి ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి శుక్రవారం నుండి ఉదయం మోడల్ స్కూల్ విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు ఏర్పాటు చేస్తునట్టు విద్యార్థులకు అందరికీ తెలియజేయాలని సూచించారు. ఈ నిర్ణయం పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసారు.

## గంజాయి అమ్ముతున్న ఇద్దరు అరెస్టు ,ఇద్దరు ఫరారు

## 250గ్రాముల గంజాయి స్వాదీనం

మిర్యాలగూడ , నవంబర్ 13:- (వార్త మిర్రర్) గంజాయి వ్యాపారం చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్టు రూరల్ ఇన్స్పెక్టర్ పిఎన్డి ప్రసాద్ గురువారం విలేఖరుల సమావేశంలో తెలిపారు. అమర లింగం, పులిజాల లక్ష్మీనారాయణ ఫరారు కాగాషేక్ రియాజ్, కామాజీ వంశీలను అరెస్టు చేసి 250 గ్రాముల గంజాయి ఒక మొబైల్ ఫోన్స్వాధీనం చేసుకున్నామని ఇన్స్పెక్టర్ ప్రసాద్ తెలిపారు. గూడూరు గ్రామశివారులోని యాదాద్రి వెంచర్ వద్ద ఇద్దరు వ్యక్తులు అక్రమంగా గంజాయి తీసుకొని వస్తున్నారని సమాచారం రాగా మిర్యాలగూడ రూరల్ పోలీసు స్టేషన్ ఎస్ఐ ఎం.లక్ష్మయ్య సిబ్బంది, పంచులతో వెళ్ళి అక్కడ ఇద్దరు అనుమానాస్పదంగా కూర్చొని ఉన్నవారిని పట్టుబడి చేసి ఒప్పుకోలు పంచనామా నిర్వహించి నిందితుల నుండి 250 గ్రాముల గంజాయి, ఒక మొబైల్ ఫోన్ స్వాదీన పరచుకొని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ ఎం.లక్ష్మయ్య నాయకత్వంలో, ఎస్ఐ-2 ఏ.సైదులు, ఎఎస్ఐ డి. రాములునాయక్, కానిస్టేబుళ్లు ఎం.సైదానాయక్, కె. నరేశ్, మహిళా సిబ్బంది కె.ఉషా, క్లూస్ టీం సిబ్బంది ఎఎస్ఐ ప్రభు, డ్రైవర్ ఎస్.మురళి పంచానామా నిర్వహించారు. మిర్యాలగూడ రూరల్ పోలీసులు గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎగిరేది కాంగ్రెస్ జెండా

## నవీన్ యాదవ్ విజయ తథ్యం- సిహెచ్ యాదయ్య



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 : జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరనుంది అని మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య విశ్వాసం వ్యక్తం చేశారు.గురువారం మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు, కాబోయే ఎమ్మెల్యే నవీన్ యాదవ్ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు యాదయ్య మాట్లాడుతూ జూబ్లీహిల్స్లో 282 బూత్ పరిధిలో పలు కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించామని,యువ నాయకుడు నవీన్ యాదవ్ విజయం తద్దేమని అన్నారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్చార్జి ఎర్ర నవీన్ కుమార్,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు

## కామారెడ్డి బీసీల ఆక్రోశ సభను విజయవంతం చేద్దాం

## బీసీఐఎఫ్ కో ఆర్డినేటర్ బొల్లంపల్లి ఆంజనేయులు పిలుపు



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 : కామారెడ్డిలో తలపెట్టిన బీసీల ఆక్రోశ సభకు బీసీ కులాల ప్రజలు పెద్ద పాల్గొని విజయవంతం చేయాలని బీసీఐఎఫ్ రంగా రెడ్డి జిల్లా కో ఆర్డినేటర్ బొల్లంపల్లి ఆంజనేయులు పిలుపు నిచ్చారు. గురువారం ఆంజనేయులు మాట్లాడుతూ.. ఈ నెల 15న కామారెడ్డి జిల్లా కేంద్రం సత్య కన్వెన్షన్ హాల్ లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి ఆధ్వర్యంలో తలపెట్టిన బీసీల అక్రోశ సభకు బీసీ సంఘాల, బీసీ కుల సంఘాల, బీసీ మేధావులు, యువకులు, విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీసీల ఆక్రోశ సభకు ముఖ్య అతిథులుగా బీసీఐఎఫ్ చైర్మన్, మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, మాజీ జస్టిస్ ఈశ్వరయ్య, బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసి చైర్మన్ డాక్టర్ విశారదన్ మహారాజ్, బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, బీసీఐఎఫ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ చామకూర రాజు, తదితరులు పాల్గొననున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో స్థానిక సంస్థలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఉప వర్గీకరణతో అమలు చేస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. స్థానిక సంస్థలో 42 శాతం రిజర్వేషన్లతో పాటు దాదాపు 21 హామీలు ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు రెండు ఏళ్ళు అవుతున్న ఏ ఒక్క హామీని అమలు చేసిన దాఖలాలు లేవని మండిపడ్డారు. బీసీ హక్కులను విస్మరించిన ఏ ఒక్క పార్టీని వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు.



## పెద్దమునిగల్ అంగన్వాడి ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడావో

నేరేడు గోమ్ము నవంబర్ 13 వార్త మిర్రర్ : నేరేడు గోమ్ము మండలం పెద్ద మునిగల్ సెక్టార్ పరిధిలో అంగన్వాడీ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శిశు విగ్రహాలపై ఆడపిల్లల వివక్షత పై బాల్యవివాహాల నిర్మూలన అక్రమ దత్తాత వంటి అంశాలపై అవగాహన కల్పించారు ఆపద సమయంలో చైల్డ్ వెల్ఫేర్ నెంబర్ 1098 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సూపర్వైజర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

# బ్రహ్మ రాసిన రాతను ఎలా మార్చుకోవచ్చో తెలుసా

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 13 : బ్రహ్మ రాసిన రాతను ఎవరూ మార్చలేరు ఈ మాట మనం తరచుగా వింటూ ఉంటాం. బ్రహ్మ రాసిన రాతను జీవితంలో ఎదురైన ఓటమిలకు, కష్టాలకు మన తలరాతను నిందించడం సర్వసాధారణం. అయితే మన జీవితం కేవలం విధి ఆడిస్తున్న నాటకమా? మన చేతుల్లో ఏమీ లేదా? తలరాత మార్చలేనప్పుడు ఇన్ని పూజలు ఎందుకు అనే డౌటు కూడా చాలామందికి వస్తుంటది. తలరాత మార్చుకున్న విషయంపై మన పురాణాలు, చరిత్ర అద్భుతమైన సమాధానాలు ఇసున్నాయి. తలరాత అనేది ఒక ప్రారంభ స్థానం మాత్రమేనని, దాన్ని మార్చుకోవచ్చని అవి నిరూపిస్తున్నాయి. మన తలరాతను బ్రహ్మ రాసేసి తల్లి గర్భంలోకి పంపే ముందు నా రాతను నేను కూడా మార్చలేను కేవలం ఉపాసన శక్తితోనే తలరాతను ఎవరికి వారు మార్చుకోగలరు అని బ్రహ్మ స్పష్టంగా చెబుతారు. ఆ ఉపానస మార్గమే భగవన్నామస్మరణ. నిరంతరం భక్తితో భగవంతుని ధ్యానిస్తూ జప దాన పుణ్య కర్మలను అనుసరిస్తే ఎవ్వరైనా తమ తలరాతను మార్చుకోవచ్చని పండితులు చెబుతుంటారు. మార్కండేయుడిని ఇందుకు ఉదాహరణగా చెబుతుంటారు.

### పురాణాలు చెప్పే పాఠాలు

పదహారేళ్లకే మృత్యువు రాసిపెట్టి ఉన్న మార్కండేయుడు తన తలరాతకు తలవంచలేదు. శివుడిని ఏకాగ్రతతో ప్రార్థించాడు. యముడు తన పాశాన్ని విసిరినప్పుడు మార్కండేయుడు శివలింగాన్ని గట్టిగా పట్టుకున్నాడు. భక్తుడిని రక్షించడానికి సాక్షాత్తూ ఆ మహాశివుడే యముడిని ఎదిరించి, మార్కండేయుడికి చిరంజీవిగా వరం ప్రసాదించాడు. ఇక్కడ భక్తి, సంకల్పం..బ్రహ్మరాతను మార్చేశాయి. మరో శక్తివంతమైన ఉదాహరణ సావిత్రి. ఆమె భర్త సత్యవంతుడికి అల్పాయుష్షు అని తెలిసినా, ఆమె వెనకడుగు వేయలేదు. యమధర్మరాజు సత్యవంతుడి ప్రాణాలను తీసుకెళ్తున్నప్పుడు, ఆమె తన పాతివ్రత్య మహిమతో వాక్చాతుర్యంతో యముడినే అనుసరించి, అద్భుతమైన వాదనలతో ఆయన మనసును గెలిచి, తన భర్త ప్రాణాలను తిరిగి పొందింది. ఇది స్త్రీ సంకల్ప బలానికి, పట్టుదలకు ప్రతీక.



### చరిత్ర నేర్పిన సత్యాలు

పురాణాలే కాదు మన కళ్ల ముందున్న చరిత్ర కూడా ఇదే సత్యాన్ని ఘోషిస్తోంది. ఒక పేద కుటుంబంలో, చెక్క ఇంట్లో పుట్టిన అబ్రహం లింకన్ జీవితంలో ఎన్నో వైఫల్యాలను చవిచూశారు. అయినా పట్టువదలకుండా ప్రయత్నించి అమెరికా అధ్యక్షుడిగా చరిత్రలో నిలిచిపోయారు. ఆయన తలరాతలో పేదరికం రాసి ఉండవచ్చు, కానీ ఆయన కృషితో దాన్ని తిరగరాసుకున్నారు. మన దేశంలో పేపర్ బాయ్ స్థాయి నుండి భారత రాష్ట్రపతిగా, మిసైల్ మ్యాన్"గా ఎదిగిన డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం జీవితం మనందరికీ ఒక గొప్ప పాఠం. పరిస్థితులు, తలరాత అనేవి కేవలం సాకులేనని అకుంఠిత దీక్ష, కఠోర శ్రమ ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించవచ్చని ఆయన జీవితం నిరూపించింది. తలరాత అనేది విధి మన చేతికిచ్చిన ముడిసరుకు లాంటిది. కర్మ సిద్ధాంతం ప్రకారం మన గత కర్మల ఫలం మన ప్రస్తుత పరిస్థితికి కారణం కావచ్చు. కానీ మన ప్రస్తుత సంకల్పం, ప్రయత్నం, సత్కర్మలు మన భవిష్యత్తును నిర్దేశిస్తాయి.

**- తిరుమల శంకర్**

# ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం రోడ్డున పడ్డ నిరుపేద కుటుంబం

### ప్రమాదంలో మరణించిన బాలుడు, రెండు కాళ్లు కోల్పోయిన తండ్రి

### తండ్రి మరణించిన నెలకే కొడుకు మరణం

### రోడ్డు ప్రమాదంలో చిద్రమైన చిన్న కుటుంబం

### వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తుల వినతి





కొండ మల్లేపల్లి నవంబర్ 13 వార్త మిర్రర్ :ఒక ఆటో డ్రైవర్ నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగా ఓ కుటుంబం రోడ్డున పడింది. అభం శుభం తెలియని బాలుడు మృతి చెందాడు. ఓ తండ్రి తన రెండు కాళ్ళను కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.తల్లికి భర్త బతికి ఉన్నాడన్న మాట తప్ప బతికి ఉన్న నడవలేని భర్తను చూసి భార్య కన్నీటి రోదన. మరొకవైపు అల్లారు ముద్దుగా పెంచుకున్న కొడుకు మరణించాడనే గుండె రోదన మరొకవైపు ఇలాంటి కష్టం ఏ కుటుంబానికి రాకూడదు రానీయకూడదు అనే భావనలో శోకశాంద్రంలో మునిగిపోయిన గ్రామ ప్రజలు..కొండమల్లేపల్లి మండలం డి. ఎమ్.కుంట గ్రామానికి చెందిన యేకుల త్రివేణ్ వృత్తిరీత్యా డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నాడు. వారికి ఇద్దరు కుమారులు అందులో పెద్ద కుమారుడు రూఫజ్ రెండో తరగతి చదువుతున్నారు. వీరి జీవితం సాఫీగా సాగుతున్న సందర్భంలో ఏ కుల త్రివేణ్ తండ్రి ఆనంద్ కొన్ని ఆరోగ్య కారణాలవల్ల గత నెల రోజుల క్రితమే మరణించడం జరిగింది. వృత్తిరీత్యా డ్రైవర్ ఉద్యోగం చేసుకునే త్రివేణ్ తండ్రి మరణంతో తన గ్రామంలోనే ఉండడం జరిగింది. నెల రోజులుగా తండ్రి మరణంతో బాధలో ఉన్నత్రివేణ్ వారి బంధువుల ఇంటికి వెళ్లి నల్గొండ దేవరకొండ రహదారిపై ద్విచక్ర వాహనంపై తన పెద్ద కుమారుడు తో ప్రయాణిస్తూ ఉండగా కనగల్ బ్రిడ్జిపై వెళుతున్న ఆటో బ్రిడ్జిపై ఉన్న గుంతను తప్పించబోయి ఒక్కసారిగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ప్రయాణిస్తున్న తండ్రి కొడుకులు ఒక్కసారిగా బ్రిడ్జి సైడ్ పిల్లర్ తగలడంతో కొడుకు తలకు మెడకు వెధవ కింద తీవ్ర గాయాలు, తండ్రికి మోకాళ్ళకు మెడకు ఎడమ మోచేయి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదంలో గాయపడిన ఇద్దరిని హైదరాబాదులోనే ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్న కుమారుడు రూఫాజ్ (10) మృతి చెందారు. తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న తండ్రి త్రివేణ్ డాక్టర్లు చికిత్స అందించినప్పటికీ పూర్తిగా గాయపడిన రెండు కాళ్ళను తీసివేయాలని డాక్టర్లు సూచించినట్లు వారు బంధువులు తెలిపారు. అదేవిధంగా తీవ్రత స్రావంతో తలకు కూడా బలమైన గాయాలు తగిలాయని చేయు విరిగిందని వైద్యులు తెలియజేశారని బంధువులు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాదులో చికిత్స పొందుతున్న వారికి తీవ్ర ఆర్థికపరమైన ఇబ్బంది ఉందని గ్రామస్తులు వారి మిత్రులు వారికి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా వారికి ఆర్థికపరమైన సహాయాన్ని అందజేస్తున్నారు. ప్రస్తుతం గ్రామస్తులు వారికి అవసరమైన వైద్యాన్ని అందించినప్పటికీ రానున్న రోజుల్లో వారు మరింత కోలుకోవాలని వారికి ఎంతో కొంత ఆర్థికపరమైన అవసరాలు ఉంటాయని గ్రామస్తులు తెలియజేయడం జరిగింది. ఈ వార్త ద్వారా ఎవరైనా స్పందించి వారి కుటుంబానికి మీకు తోచిన సహాయాన్ని ఈ నెంబర్ కు 96406 70402 ఫోన్ పే, గూగుల్ పే ద్వారా చెల్లించి వారి కుటుంబానికి తగినంత ఆర్థికపరమైన సహామే కాకుండా మనోధైర్యం చేకూరేలా మీరందరూ స్పందించాలని కోరుతూ ఈ చిన్న ప్రయత్నానికి మీరందరూ ఆ కుటుంబానికి చేయూతగా ఉండాలని గ్రామస్తులు కోరుతున్నారు....

# అంతర్ రాష్ట్ర జిల్లా మేకల దొంగతన ముఠా అరెస్టు

### 3 లగ్జరీ కార్లు, ?1.20 లక్షల నగదు స్వాధీనం



చింతపల్లి నవంబర్ 13 వార్తా మిర్రర్ :ఖరీదైన కార్లను ఉపయోగించి రాత్రిపూట మేకలను దొంగిలించే అంతర్ జిల్లా ముఠాను చింతపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఈ వివరాలను దేవరకొండ ఏఎస్పి మౌనిక వెల్లడించారు...నిందితుల నుంచి ?1.20 లక్షల నగదు, ?36 లక్షల విలువైన మూడు లగ్జరీ కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు....అరెస్టయిన నిందితులు - అమ్లూరి విజయ్ ప్రసాద్, దాసర్ల వినోద్ కుమార్, గుంజా కార్తీక్, సంపంగి శారద, మరియు అమ్లూరి నందిని ఏ బేబీ - నల్గొండ మరియు పల్నాడు జిల్లాల్లోని బహుళ పోలీస్ స్టేషన్లలో గతంలో 30 కి పైగా దొంగతనాల కేసుల్లో పాల్గొన్న సాధారణ నేరస్థులు. గతంలో జైలు శిక్ష అనుభవించినప్పటికీ, అనుమానం రాకుండా ఉండటానికి వారు స్కార్పియో కార్ల వంటి ఖరీదైన వాహనాలను ఉపయోగించి మేకలను దొంగిలించడం కొనసాగించారు...ఆ ముఠా పగటిపూట నిఘా నిర్వహించి, రాత్రిపూట దొంగతనాలు చేసి, తర్వాత దొంగిలించిన మేకలను స్థానిక మార్కెట్లలో విక్రయించి, డబ్బును విచ్చలవిడిగా ఖర్చు చేసేవారు. ఇద్దరు నిందితులు - సంపంగి వెంకటేష్ మరియు శబరీష్ ప్రస్తుతం పరారీలో ఉన్నారు.. ఈ సమావేశంలో దేవరకొండ ఏఎస్పి మౌనిక ఐపీఎస్ పర్యవేక్షణలో, సీఐ రాజు (నాంపల్లి), ఎస్సై రామమూర్తి (చింతపల్లి), మరియు సిబ్బంది సభ్యులు హెడ్ కానిస్టేబుల్ సైదులు, పిసిలు చరణ్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, విజయ్, హెూంగార్డ్ శేఖర్ నేతృత్వంలోని పోలీసు బృందం నిందితులను విజయవంతంగా పట్టుకుంది. నల్గొండ ఎస్పీ వారి వేగవంతమైన చర్యను అభినందించారు మరియు వారి ప్రశంసనీయమైన పనికి బృందానికి బహుమతులు ఇచ్చారు...



## శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో బోరు ను ప్రారంభించిన..

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 13 చౌటుప్పల్ మండలం వలిగొండ రోడ్డు లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వాములు,భక్తుల సౌకర్యార్థం కాంగ్రెస్ నాయకులు విప్లవ్ కుమార్ తన సొంత నిధులతో శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో బోరు వేయించడం జరిగింది.ఈ బోరు ను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. తనంతరం మాట్లాడుతూ గుడి అభివృద్ధి కోసం తన వంతు సాయం చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మొదుగల రమేష్ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వీ నరసింహ గౌడ్,మండల అధ్యక్షులు బోయ దేవేందర్ బత్తుల విప్లవ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు..

# పత్తి కూలీలతో వెళ్తున్న ఆటో బోల్తా





నేరేడు గొమ్ము నవంబర్ 13 వార్త మిర్రర్ :::::

నేరేడు గొమ్ము మండలం సమీపంలో పత్తి కూలీలతో వెళుతున్న ఆటో బోల్తా పడడంతో 14 మందికి గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స కోసం వారిని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం దేవరకొండ నియోజకవర్గం పీఏపల్లి మండలం పెద్దగుమ్మడం గ్రామానికి చెందిన 20 మంది పత్తి కూలీలు రోజువారీగా కూలి పని కోసం గురువారం నాడు నేరేడు గొమ్ము మండలం కాసరాజు పల్లి గ్రామానికి కూలి కోసం బయలుదేరారు. బుగ్గ తండా సమీపంలో ఉదయం సుమారు 9 గంటల ప్రాంతంలో ఆటో అదుపుతప్పి ఒక్కసారిగా బోల్తాపడడంతో ఆటోలో ప్రయాణిస్తున్న కూలీలు తీవ్ర గాయాలతో గాయపడ్డారు. గాయపడిన వారిని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఎస్సై నాగేంద్ర సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. ప్రమాదానికి కారణం పరిమితికి మించిన ప్రయాణికులను ఎక్కించడం వల్లే ప్రమాద జరిగినట్లు ప్రాథమిక అంచనా వేశారు. ఆటోను నిర్లక్ష్యంగా నడిపిన ఆటో డ్రైవర్ పై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.